**<u>ఆయుష్మాన్ డా వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ EKYC పద్ధతి ద్వారా నమోదు, కార్డు జనరేషన్ చేయుట మరియు పంపిణి చేయు విధానం</u>**





**అవసరమైన మొబైల్ యాప్ ల ఇంస్టాల్ మరియు మీరు ఆపరేటర్ గా నమోదు ప్రక్రియ:**

స్టెప్ 1: మీ మొబైల్ లోని ఆండ్రాయిడ్ వెర్షన్ తప్పనిసరిగా 9.0 లేదా అంతకన్నా ఎక్కువ వెర్షన్ ఉపయోగంలో ఉండాలి



స్టెప్ 2: మొదటగా మీరు మీ మొబైల్ ఫోన్ లో ఆయుష్మాన్ భారత్ (పీఎంజెఏవై ) యాప్ ను కూడా ఇంస్టాల్ చేసుకోవాలి.

https://play.google.com/store/apps/details?id=org.nha.pmjay




స్టెప్ 3: ఆధార్ ఫేస్ ID అనే మొబైల్ యాప్ ని డౌన్లోడ్ చేసి ఇంస్టాల్ చేసుకోవాలి

https://play.google.com/store/apps/dev?id=6767333309690298459




స్టెప్ 4: తరువాత వచ్చే “డేటా షేరింగ్ పాలసీ” విధానానికి సమతిస్తు క్రింద చూపిన విధంగా "యాక్సెప్ట్" అని క్లిక్ చేయాలి.






స్టెప్ 5: వెంటనే వచ్చిన యాప్ హోమ్ పేజీ లోని


- "లాగిన్" ను క్లిక్ చేసి బాష ను సెలెక్ట్ చేసుకోని,







- "లాగిన్ యాస్" వద్ద "ఆపరేటర్" అని సెలెక్ట్ చేసుకొని,



- మీ రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ ను ఎంటర్ చేసి "నెక్స్ట" అని క్లిక్ చేయాలి.




- వచ్చిన 6 అంకెల ఓటీపీ ని ఎంటర్ చేసి నెక్స్ట అని క్లిక్ చేయాలి




- ఒకవేళ మీ మొబైల్ నెంబర్ తో ఆపరేటర్ గా రిజిస్టర్ అవ్వడానికి అంగీకరించని పక్షం లో మీ డిజిటల్ అసిస్టెంట్ లేదా పంచాయత్ వార్డ్ సెక్రటరీ లాగిన్ ద్వారా ముందు మీ మొబైల్ నెంబర్ ను మార్చుకోవాలి. ఆ మార్చిన నెంబర్ ను పీఎంజేఏవై లో మార్పు చేశాక మాత్రమే మీరు ఆపరేటర్ గా రిజిస్టర్ కాగలుగుతారు.

- ఇప్పుడు మీరు మర్చిపోకుండా ఉండే ఒక "4 అంకెల "పిన్"" ని ఎంటర్ చేయాలి.





**గమనిక:** ఈ 4 అంకెల పిన్ నెంబర్ ను ఉపయోగించి మాత్రమే  మీరు ఎప్పుడు ఈ యాప్ ను వాడగలుగుతారు. కావున మీరు ఈ పిన్ ను మీకు గుర్తుఉండేలా ఒక 4 అంకెల నెంబర్ ను ఉంచవలసినదిగా మనవి.

ఇక్కడితో "ఆపరేటర్" గా మీరు నమోదు అయినట్టే.

ఇప్పుడు పీఎంజెఏవై యాప్ తో ఆయుష్మాన్ డా వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు నమోదు మరియు ఆన్లైన్ కార్డు జెనెరేట్ చేసే విధానం:

- ఆయుష్మాన్ డా వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ను రెండు రకాలుగా నమోదు చేయవచ్చు




1. ఆధార్, UHID ద్వారా లబ్దిదారులను గుర్తించి (Search by ID)

2. వారి జిల్లా, మండలం, సచివాలయం, క్లస్టర్ (Search by village/town)

## 1. ఆధార్, UHID ద్వారా లబ్ధిదారులను గుర్తించి (Search by ID)

- క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా మీ క్లస్టర్ ID లో ఉన్న ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారుల వివరాలను పొందవచ్చు.

  https://egsws.ap.gov.in/AyushmanbharatData.aspx




- తద్వారా వారి UHIDను ఉపయోగించి మీరు (Search by ID) నుండి నమోదు చేయవచ్చు.
- నమోదు చేయవలసిన లబ్ధిదారుని ఆధార్ లేదా UHID ఎంటర్ చేయగానే వారి కుటుంబ సభ్యుల వివరాలు క్రింద చూపిన విధంగా వస్తాయి.



➢ అందులో మీరు నమోదు చేసి వ్యక్తి ని ఎంచుకొని ఆ వ్యక్తి వివరాల వద్ద ఉన్న "Authenticate" అనే బటన్ ను క్లిక్ చేసి. నమోదు చేసే లబ్ధిదారుని ఆధార్ కు అతని ఫోన్ నెంబర్ లింక్ ఉందో లేదో కనుక్కొని "Authorization type" లో




1. "మొబైల్ ఓటీపీ"

   (లేదా)

2. "ఫేస్ ఆత్ " ని ఎంచుకోవాలి.

**"ఫేస్ ఆత్ " ఎంచుకుంటే** : క్రింద తెలిపిన 5 విషయాలను పాటించవలసి ఉంటుంది

1. మీరు లబ్ధిదారుని మీ ఫోన్ ఎదురుగ ఉండవలసి ఉంటుంది ఫోన్ లో సెల్ఫీ కెమెరా ఆన్ చేయరాదు

2. ఫోన్ కు మరియు లబ్ధిదారునకు మధ్య కనీసం 1లేదా 1. అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి (అంతకుమించి తక్కువ ఉన్న లేదా ఎక్కువ ఉన్న కెమెరా ఆ వ్యక్తి ని గుర్తించక పోవచ్చు)

3. లబ్ధిదారుని మీద సరిపడా వెలుతురు పడేలా చూసుకోవాలి.

4. ఈ ఫేస్ ద్వారా చేసే పద్ధతిలో లబ్ధిదారుడు కనీసం 2 లేదా 3 సార్లు కనురెప్పలను ఆడించవలసి ఉంటుంది.

5. మొబైల్ ఫోన్ ను మరియు లబ్ధిదారుడిని వీలైనంత వరకు కదలకుండా ఉండేలా చూడాలి.




- మీకు క్రింద చూపిన విధంగా ఆకుపచ్చ రంగులో టిక్ వచ్చి "Image sucessfully captured" అని వస్తే లబ్ధిదారుని ఫేస్ ద్వారా గుర్తించే ప్రక్రియ అయినట్టు గా గుర్తించాలి.



- ఒకవేళ క్రింద చూపిన విధంగా ఎర్ర రంగులో " X " సింబల్ వచ్చినచో మళ్ళీ ఫేస్ ఆత్ గుర్తింపు ప్రక్రియను పైన తెలిపిన విదంగా మళ్ళీ చేయవలసిఉంటుంది.




**"మొబైల్ ఓటీపీ" ఎంచుకుంటే** లబ్ధిదారునికి వచ్చిన ఓటీపీ ను ఎంటర్ చేసి నమోదు చేయాలి. ఇప్పుడు పైన తెలిపిన విధంగా మొబైల్ నెంబర్ ను నమోదు చేసి వచ్చిన ఓటీపీ మళ్ళీ ఎంటర్ చేసి ఫోటో తీసి సబ్మిట్ బటన్ కొట్టి నమోదును ముగించాలి.




ఇక్కడితో EKYC ద్వారా గుర్తించే విధానం ముగిసినట్టే.

- ఇప్పుడు లబ్ధిదారుని మొబైల్ నెంబర్ ను ఎంటర్ చేసి దానికి వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి "టేక్ ఫోటో అని క్లిక్ చేయాలి లబ్ధిదారుని ఫోటోని తీయవలసిఉంటుంది, ఒకవేళ ఫోటో సరిగా రాకపోతే సరిగా వచ్చేలా మరోసారి ఫోటో తీయాలి. ఆ తరువాత రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం ఎంచుకోవాలి.

**గమనిక:** లబ్ధిదారుని క్రింద చూపిన విధంగా ఛాతి పైన వరకు వరకు (పాస్ పోర్ట్ సైజు) మాత్రమే ఫోటో తీయాలి.

- తరువాత “Terms & conditions " అనే "చెక్ బాక్స్" ను టిక్ చేసి "సబ్మిట్ (SUBMIT)" బటన్ ను నొక్కవలసి ఉంటుంది.

- ఒకవేళ మీరు పొందుపరచిన వివరాలు ఆధార్ తో సరిపడా ఉంటె "ఆటో అప్రూవల్ " పద్ధతి ద్వారా కార్డు వెంటనే జెనెరేట్ అవుతుంది.
- ఏ లబ్ధిదారుల వివరాలైతే ఆధార్ వివరాలతో సరిపోలేదో, EKYC అయిన ఆ లబ్ధిదారుల వివరాలు ట్రస్ట్ (Aarogyasri) వారి ఆమోదం కోసం పంపటం జరుగుతుంది. ట్రస్ట్ వారు ఆమోదించిన తరువాత మాత్రమే వారికి కార్డు జెనెరేట్ అవుతుంది.






- సచివాలయానికి చెందిన "**ఏఎన్ఎమ్**", వాలంటీర్ల ద్వారా ఆ సచివాలయం పరిధిలో గుంర్తించబడిన అన్ని కుటుంబాల నమోదు అయ్యే విధంగా పర్యవేక్షిస్తారు.
- ఆటో అప్రూవ్ అయిన లబ్ధిదారులకు ఆయుష్మాన్ డా వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ PVC హెల్త్ కార్డు ప్రింటింగ్ కి పంపబడతాయి.
- ప్రింట్ అయిన ఆయుష్మాన్ డా వై యస్ ఆర్ ఆరోగ్యశ్రీ PVC హెల్త్ కార్డులను సచివాలయం లో ని "**ఏఎన్ఎమ్**"కు అందచేయబడతాయి. వాటిని పైన తెలిపిన విధంగా సదరు వాలంటీర్ పంపిణి చేయించే బాధ్యత ఏఎన్ఎమ్ పై ఉంటుంది.

**2. రాష్ట్రం, జిల్లా, మండలం, సచివాలయం, క్లస్టర్ (Search by village/town)**

ఈ పద్ధతి ద్వారా మీరు ముందుగా

State (రాష్ట్రం): ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకొని,


District (జిల్లా):  మీ జిల్లా

Block (మండలం : మీ మండలం

Village (సచివాలయం): మీ సచివాలయం

Cluster ID (క్లస్టర్): మీ క్లస్టర్ ID ను

ఎంచుకొని "View list" ను నొక్కిన వెంటనే ఆ క్లస్టర్ పరిధిలో ఉన్న లబ్ధిదారుల వివరాలు వస్తాయి.




- ఇందులో మీరు పేరు ద్వారా లబ్ధిదారుని వెతికే సౌలభ్యం ఉండటం వల్ల మీరు నమోదు చేయబోయే లబ్ధిదారుని ఆ లిస్ట్ నుండి వెంటనే ఎంచుకోవచ్చు.


- అందులో మీరు నమోదు చేసే లబ్ధిదారుని ఎంచుకొని పైన తెలిపిన "మొబైల్ ఓటీపీ" లేదా "ఫేస్ ఆత్" ప్రక్రియ ద్వారా EKYC చేసి నమోదు చేయవలసి ఉంటుంది.

**పంపిణి చేయు విధానం:**

"కార్డు డెలివరీ" ని సెలెక్ట్ చేసుకొని లబ్ధిదారుని UHID లేదా ఆధార్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు "లిస్ట్" లో వస్తాయి.




వచ్చిన కుటుంబ సభ్యుల వివరాలలో "Authenticated" అని ఉన్న లబ్ధిదారుల కార్డులు మాత్రమే పంపిణి చేయటానికి వీలవుతుంది.



కార్డులు నేరుగా లబ్ధిదారునికి కానీ వారి కుటుంబ సభ్యునికి కానీ ఇవ్వవచ్చు అందుకు గాను "self ", "Family" అని రేడియో బటన్స్ ఉంటాయి




వాటిలో లబ్ధిదారుడైతే self అని లేదా కుటుంబ సభ్యులైతే family అని ఎంచుకొని "submit" బటన్ క్లిక్ చేసి, కార్డు తీసుకొనదలచిన వారి ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా కార్డు డెలివరీ చేయవలసి ఉంటుంది.